

RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | ఆదివారం 31, మే 2026 | సంపుటి :16 సంచిక :62 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00

## పలు జిల్లాల్లో పర్యటించనున్న
# సీఎం రేవంత్ రెడ్డి..



### షెడ్యూల్ విడుదల..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జూన్ 1న ఆదిలాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.జూన్ 3న రంగారెడ్డి జిల్లా కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం కోహెడలో 239 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో మార్కెట్‌ను నిర్మించనుంది.

వార్త 2లో






## నలుగురు డిప్యూటీ
# సీఎంలకు డీకే విముఖత..

కర్ణాటక ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనతో విభేదించినట్టు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తన నిర్ణయాన్ని ఆయన కేంద్ర అధిష్ఠానానికి తెలియజేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో చాలామంది సీనియర్లు ఉన్నందున కొందరిని మాత్రమే ఉపముఖ్యమంత్రులుగా ఎంపిక చేయడం వల్ల పార్టీ శ్రేణులో అసంతృప్తి తలెత్తవచ్చని పార్టీకి ఆయన వివరించినట్టు తెలుస్తోంది.

వార్త 2లో



## ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు.

2

## కాళేశ్వరం మరమ్మతులపై రాష్ట్ర
# ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: దత్తాత్రేయ



హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని విమర్శించారు.

వార్త 2లో



2

## మండు టెండలో నిరాహార దీక్ష ప్రారంభించిన మనోజ్ జారంగే

## బీఆర్ఎస్ నేత బాల్క
# సుమన్ అరెస్ట్



2

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలిస్తున్నారు.

## మహిళలకు, నిరుద్యోగులకు,
# రైతులకు కాంగ్రెస్ మోసం చేసింది: కెటిఆర్



2

చూస్తుండగానే రెండున్నరేళ్లు అయిపోయిందని, కాంగ్రెస్ చేసేందేమీ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ముషీరాబాద్ కశీష్ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కెటిఆర్ హాజరయ్యారు. పార్టీ సభ్యత్వం, సర్ తదితర అంశాలపై శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలన్నారు ఏమైంది? అని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు.

## రెండు గంటలు
# చర్చలు..సంతకం చేయని ట్రంప్



**హైదరాబాద్:**
పశ్చిమాసియాలో శాంతి చర్చలపై ఊగిసలాట కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏక పక్ష డిమాండ్లతో ట్రంప్ ఇరాన్ ను లొంగతీసుకోవాలని శతవి ధాల ప్రయత్నాలు చేస్తున్నాడు. యూఎస్ అనుకూల డిమాండ్‌ల పత్రంపై తాము ఎట్టి పరిస్థితుల్లో సంతకాలు చేయబోమని ఇరాన్ స్పష్టం చేసింది. తాజా గా అమెరికా వైట్ హౌస్‌లో జరిగిన సమావేశంలో ఇరాన్‌తో ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా తుది ఆమోదం తెలపలేదు. ఇరాన్‌తో ఒప్పందంపై చర్చించేందుకు, తుది నిర్ణయం తీసుకునేందుకు ట్రంప్ వైట్‌హౌస్ సిచ్యువేషన్ రూమ్‌లో తన సలహాదారులతో సమావేశమ య్యారు. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు జరిగింది. అయినప్పటికీ ఆ ఒప్పం దంపై ట్రంప్ ఇప్పటివరకు అధికారికంగా సంతకం చేయడం గానీ, తుది ఆమోదం ప్రకటించడం గానీ జరగలేదు. ఈ డీల్‌పై సంతకం చేయకుండానే ట్రంప్ అక్కడి నుంచి వెళ్లిపోయారని సీఎన్ఎన్ కథనం వెలువరించింది.కాగా, ట్రంప్ ఈ డీల్‌పై పూర్తి సంతృప్తిగా లేరట. ఇరాన్‌తో కుదిరే ఏ ఒప్పందమైనా అది అమెరికాకు మేలు చేసిదిగా ఉండాలని, అధ్యక్షుడు ట్రంప్‌ను సంతృప్తిపరచాలని, అప్పుడే ఆయన తుది ఆమోదం తెలుపుతారని వైట్‌హౌస్ అధికారి తెలిపారు.



2

# రాజస్థాన్‌లో భారీ ఇసుక తుపాను...

రాజస్థాన్‌లోని పలు జిల్లాలను శనివారం శక్తిమంతమైన ఇసుక తుపాను ముంచెత్తింది. దట్టమైన ధూళి మేఘాలు ఆకాశాన్ని కమ్మేయడంతో వాతావరణం ఒక్కసారిగా అంధకారంగా మారింది. ఇసుక తుపాను అనంతరం భారీ వర్షం కురిసింది. ఈ తుపాను ప్రభావం చురు జిల్లాపై అధికంగా కనిపించగా, బికనీర్, శ్రీ గంగానగర్ జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది.



## సుమన్ మాటల వెనక కుట్ర కేసీఆర్‌ది: ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

బీఆర్ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

2

# నలుగురు డిప్యూటీ సీఎంలకు డీకే విముఖత..

## మంత్రివర్గంలో వీరికి ఛాన్స్

బెంగళూరు: న్యూస్‌వార్ ప్రతినిధి

కర్ణాటక ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనతో విభేదించినట్టు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తన నిర్ణయాన్ని ఆయన కేంద్ర అధిష్ఠానానికి తెలియజేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో చాలామంది సీనియర్లు ఉన్నందున కొందరిని మాత్రమే ఉపముఖ్యమంత్రులుగా ఎంపిక చేయడం వల్ల పార్టీ శ్రేణులో అసంతృప్తి తలెత్తవచ్చని పార్టీకి ఆయన వివరించినట్టు తెలుస్తోంది.

### సీఎల్‌పీ సమావేశం

సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడంతో కర్ణాటకలో అధికార పంపకాలకు సంబంధించిన ఒప్పందంపై చాలాకాలంగా వినిపిస్తున్న ఊహాగానాలకు తెరపడింది. జూన్ 3న డీకే శివకుమార్.. కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఏర్పాటు, పార్టీ సంస్థాగత



పునర్నిర్మాణంపై సీనియర్ నేతలతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు కూడా సాగిస్తోంది. ఈ నేపథ్యంలో కీలకమైన కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ (సీఎల్‌పీ) సమావేశం శనివారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో సీఎల్‌పీ నేత ఎన్నిక జరుగుతుంది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తుమకూరు నుంచి నేరుగా సీఎల్‌పీ సమావేశానికి రానున్నారు. ఇటీవలే కన్నుమూసిన మాజీ మంత్రి కె.వెంకటరమణప్పకు నివాళులర్పించేందుకు ఆయన తుమకూరు వెళ్లారు.

### కొద్ది మందితోనే డీకే ప్రమాణస్వీకారం

జూన్ 3న డీకే శివకుమార్‌తో పాటూ కొద్ది మంది మంత్రులే ప్రమాణస్వీకారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నారు. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. కర్ణాటక అసెంబ్లీలో 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలుంటుంది.

### పరిశీలనలో కీలక మంత్రులు

మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. వారిలో ఎంబీ పటేల్, జి.పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్ పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్‌ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ఆధారంగానే మంత్రివర్గం తుది కూర్పు ఉంటుందని చెబుతున్నారు.

# ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు. వారి నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అణుకేంద్రాలు, ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, పవర్‌ప్లాంట్ వంటి కీలకమౌలిక వసతులను ఈ ఉగ్రవాదులు టార్గెట్ చేశారని పోలీసులు తెలిపారు. భద్రతా దళాలను కూడా వారు టార్గెట్ చేసే యోచనలో ఉన్నారని అన్నారు. ఉగ్రమూకపై గత కొంతకాలంగా నిఘా పెట్టి తాజాగా అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ కుట్రలో పాక్ పాత్ర ఏ మేరకు ఉంది అనే అంశంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిధులు ఎవరు ఇస్తున్నారో? ఈ ముఠాకు విదేశీ హ్యాండ్లర్లు ఎవరో? తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న సమాచారం నడుమ అక్కడి పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారు. నిఘా వర్గాల, కేంద్ర పారామిలిటరీ దళాలతో సమన్వయంతో అన్ని జిల్లా యూనిట్స్ హైఅలర్ట్‌లో ఉంటున్నాయి. ఇక గతేడాది ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 15 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులందరూ ఉన్నత విద్యావంతులు కావడంతో పోలీసులు వైట్ కాలర్ ఉగ్రవాదంపై కూడా గట్టి నిఘా పెట్టారు.

# సుమన్ మాటల వెనక కుట్ర కేసీఆర్‌ది: ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారని బాల్క సుమన్ ఆరోపించారు. ఆయన మాటలకు కౌంటర్ గా ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ స్పందించారు. సుమన్ అరెస్ట్ కావడానికి కారణం ఆయన మాటలేనని వెంకట్ అన్నారు. గాంధీభవన్ లో ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ మీడియాతో మాట్లాడుతూ...'బాల్క సుమన్ అరెస్ట్ కావడానికి ఆయన మాటలే కారణం. సుమన్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ కుట్ర ఉంది. మీకు కోపం ఉంటే మాపై దాడి చేయండి. సామాన్య ప్రజలు తిరిగే రైళ్లపై మీకు ఎందుకు అంత అక్కసు. రైళ్లలో తిరిగేది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదలే. మీకు ఓట్లేయలేదని పెదలపై కోపమా?. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేనూ నిరసన కార్యక్రమాలు చేశాను. మేం ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు చేశాము' అని వెంకట్ అన్నారు. 'కేసీఆర్ ఒకయానికి డ్రగ్ శాఖ ఇచ్చాడు. మరొకరికి పిచ్చోడిలా వాగే శాఖ ఇచ్చాడు. సుమన్‌కి రైలు పట్టాలు కోసే శాఖ ఇచ్చాడు. బీఆర్ఎస్ పార్టీని ఎవరూ పట్టించుకోవడం లేదు. తెలంగాణలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించాలని కేసీఆర్ కుట్ర చేస్తున్నారు. సుమన్ లాంటి వ్యక్తులపై పీడీ యాక్ట్ పెట్టాలి' అంటూ బల్మూరి వెంకట్ ఫైర్ అయ్యారు.

# పలు జిల్లాల్లో పర్యటించనున్న సీఎం రేవంత్ రెడ్డి.. షెడ్యూల్ విడుదల..

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అలాగే బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జూన్ 1న ఆదిలాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. జూన్ 3న రంగారెడ్డి జిల్లా కోహెడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం కోహెడలో 239 ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో మార్కెట్‌ను నిర్మించనుంది. ఆ తర్వాత అదే రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్ పర్యటిస్తారు. రాత్రికి సోమశిలలో బస చేయనున్నారు. జూన్ 4న జూరాల, నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పనులను పరిశీలిస్తారు. నార్లాపూర్, వట్టెం, ఏదుల రిజర్వాయర్లను సందర్శించి పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించనున్నారు. జూన్ 5న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలకు బస్సులను రేవంత్ రెడ్డి పంపిణీ చేయనున్నారు. రూ.199 కోట్లతో కొనుగోలు చేసిన 553 బస్సులను మహిళలకు






అందించనున్నారు. కాగా, మహిళా సంఘాలకు బస్సులు అందించి, వాటిని తెలంగాణ ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది.

# కాళేశ్వరం మరమ్మతులపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు: దత్తాత్రేయ

పెద్దపల్లి జిల్లా: న్యూస్‌వార్ ప్రతినిధి

హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్



హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలిస్తున్నారు.

### ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు: బాల్క సుమన్

పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం' అని అన్నారు.

### బాల్క సుమన్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌లో వివరాలు..

బాల్క సుమన్‌పై 326(ఫ్ర), 351(3), 353(1)(ఎ), తీ/ష55, తీ/ష 61(2)(ఖ), ఎఅం 4 జూఎజూజూఖ కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. 'సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము' అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.



# మండుటెండలో నిరాహార దీక్ష ప్రారంభించిన మనోజ్ జారంగే

ముంబై: న్యూస్‌వార్ ప్రతినిధి

మరాఠా కోటా కార్యకర్త మనోజ్ జారంగే పాటిల్ మరోసారి నిరవధిక నిరాహార దీక్షకు దిగారు. మహారాష్ట్రలోని జల్నా జిల్లా అంతర్వాలి సరతి గ్రామంలో మండుటెండల మధ్య ఆయన శనివారంనాడు నిరసన దీక్షకు కూర్చున్నారు. ఆయన చేసిన డిమాండ్లపై మహారాష్ట్ర ప్రభుత్వం చర్చలు సాగిస్తుండటంతో పాటు వాటిని సానుకూలంగా పరిశీలించగలమని శుక్రవారం రాత్రి హామీ ఇచ్చింది. అయినప్పటికీ తమకిచ్చిన హామీల అమలులో ఎడతెరిపి లేకుండా జాప్యం జరుగుతూ వస్తోందంటూ ఆయన దీక్షకు దిగారు. అంతర్వాలి సరతి గ్రామానికి చేరుకున్న జలవనరుల శాఖ మంత్రి రాధాకృష్ణన్ విఖే-పాటిల్ నిరసన దీక్షను విరమించాల్సిందిగా మనోజ్ జారంగేను కోరారు. కీలక డిమాండ్లు నెరవేర్చేందుకు మరింత సమయం ఇవ్వాలని ప్రభుత్వం తరఫున ఆయన కోరడంతో తొలి విడత చర్చలు విఫలమయ్యాయి. దీంతో మంచినీళ్లు, ఆహారం లేకుండా, మండుటెండను కూడా లెక్కచేయకుండా బహిరంగ ప్రదేశంలో జారంగే నిరసన దీక్షకు దిగారు. నిరసన ప్రదేశాన్ని ఎండ, ప్రమాదాల నుంచి రక్షణనిచ్చే ప్రదేశానికి మార్చాలని మంత్రి చేసిన విజ్ఞప్తిని కూడా ఆయన తోసిపుచ్చారు. గత ఏడాది ముంబై ఆజాద్ మైదానంలో నిరాహార దీక్ష సందర్భంగా తనకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండటంపై మనోజ్ జారంగే అసంతృప్తితో ఉన్నారు. మరాఠా రిజర్వేషన్ ప్రక్రియ కింద కుంబి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. నెలలోగా సతారా గెజిట్‌ను అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం పది నెలలుగా జాప్యం చేస్తోందని, ఇలా ఎంత కాలం వేచిచూడాలని నిలదీశారు. కుంబీ పూర్వ చరిత్రను ధ్రువీకరించే 58 లక్షల నమోదులను హైదరాబాద్ గెజిట్ నుంచి సేకరించారని, ధ్రువపత్రాలను ఎందుకు జారీ చేయలేదని ప్రశ్నించారు. సతారా గెజిట్ అమలుకు గవర్నమెంట్ రిజల్యూషన్ (జీఆర్)ను ప్రభుత్వం జారీ చేయాలని, మరాఠా కమ్యూనిటీ నుంచి అర్హులైన అప్లికెంట్లకు కుల సర్టిఫికెట్, ధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరాకరించే అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

# మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు కాంగ్రెస్ మోసం చేసింది: కెటిఆర్

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

చూస్తుండగానే రెండున్నరేళ్లు అయిపోయిందని, కాంగ్రెస్ చేసేందేమీ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ముషీరాబాద్ కశిష్ ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కెటిఆర్ హాజరయ్యారు. పార్టీ సభ్యత్వం, సర్ తదితర అంశాలపై శ్రేణులకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలన్నారు ఏమైంది? అని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ అయిందని, మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు మోసం చేసిందని విమర్శించారు. నూరు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారని, 420 హామీలు ఏమయ్యాయి? అని కెటిఆర్ ప్రశ్నించారు. పహిల్వాన్ అయినా మూడు నెలల్లోనే పిల్లలు పుట్టిస్తారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారని, మరి 30 నెలల్లో కూడా పిల్లలు పుట్టించనోడిని ఏమనాలి? అని నిలదీశారు. తెలంగాణలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి రెండున్నర లక్షలు వస్తాయని చెప్పారని, రెండున్నర లక్షలు వచ్చిన ఒక్క కుటుంబాన్ని చూపిస్తావా రేవంత్ అని చురకలంటించారు. మూడు పంటలకు రైతుబంధు ఇస్తా అన్నారని ఏమైంది? అని రైతులకు 34 హామీలు ఇచ్చారని నెరవేర్చారా? అని ప్రశ్నించారు. జిహెచ్‌ఎంసిలో రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లయినా కట్టారా? అని ఎన్ని ఇండ్లు కూలగొట్టారని? అని గుంపు మేస్త్రీనని చెప్పుకుంటాడని, కట్టేటోడు మేస్త్రీ గానీ, కూలగొట్టేటోడు మేస్త్రీ ఎట్లా అవుతారని ప్రశ్నించారు. హైడ్రా పేరు మీద పేదల ఇండ్లు కూల్చారని మానసిక క్షోభకు గురిచేశారని కెటిఆర్ మండిపడ్డారు.

# రాజస్థాన్‌లో భారీ ఇసుక తుపాను...

హైదరాబాద్ :

రాజస్థాన్‌లోని పలు జిల్లాలను శనివారం శక్తిమంతమైన ఇసుక తుపాను ముంచెత్తింది. దట్టమైన ధూళి మేఘాలు ఆకాశాన్ని కమ్మేయడంతో వాతావరణం ఒక్కసారిగా అంధకారంగా మారింది. ఇసుక తుపాను అనంతరం భారీ వర్షం కురిసింది. ఈ తుపాను ప్రభావం చురు జిల్లాపై అధికంగా కనిపించగా, బికనీర్, శ్రీ గంగానగర్ జిల్లాల్లోనూ జనజీవనం అస్తవ్యస్తమైంది. సుమారు 30 నిమిషాల పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ తుపాను బీభత్సం సృష్టించింది. ఈ గాలులకు ఇసుక భారీగా కొట్టుకొచ్చి రోడ్లు, నివాస ప్రాంతాలను కప్పేసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల రహదారులపై కొన్ని అడుగుల మేర ఇసుక పేరుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తుపాను సమయంలో దారి కనిపించక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. శ్రీ గంగానగర్ వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటడం అక్కడి తీవ్ర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టంపై గానీ జరిగినట్లు సమాచారం అందలేదని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లోనూ బికనీర్, షెఖావతి ప్రాంతాల్లో ఇలాంటి వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# డేటా సెంటర్లు- రెండు కోణాలు

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఎఐ) మౌలిక సదుపాయాలు కూడా రహదార్లు, ఓడరేవుల వంటి వ్యూహాత్మక జాతీయ ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారతదేశంలోని డేటా సెంటర్లలో దాదాపు 7 లక్షల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను (జిపియులు) మోహరించే అవకాశం ఉంది. ఇది దాదాపు 23 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాన్ని సృష్టిస్తుంది. దేశంలో ఎఐ స్వీకరణ, డేటా సెంటర్ల విస్తరణ అనేది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తెరిచింది. 2025 లో 1.6 గిగావాట్ల (జిడబ్ల్యు)గా ఉన్న భారత్ నిర్మిత డేటా సెంటర్ సామర్థ్యం, 2030 నాటికి దాదాపు 5 జిడబ్ల్యుకు చేరుకుంటుందని అంచనా. దీని వలన దాదాపు 25 బిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి అవసరమవుతుంది. 2024లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశపు ఎఐ మార్కెట్, 39 శాతం సమ్మేళన వార్షిక వృద్ధిరేటు (సిఎజిఆర్)తో 2032 నాటికి 131 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇతర అంచనాల ప్రకారం, కృత్రిమ మేధ భారత ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1.7 ట్రిలియన్ డాలర్లను జోడించగలదని ప్రభుత్వ అంచనా.

ప్రస్తుతం భారతదేశపు టెక్నాలజీ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో ప్రారంభించిన 'ఇండియా ఎఐ మిషన్' కింద ఇప్పటికే సుమారు 38,231 జిపియులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ జిపియులు భారతీయ స్టార్టప్‌లు, అకాడమియాకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచబడుతున్నాయి. ఇది కొత్త రకాల ఉద్యోగాల సృష్టికి అలాగే దేశీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఎఐ యుగంలో జిపియులు పారిశ్రామిక యంత్రాలతో సమానంగా మారుతున్నాయి. పెద్దఎత్తున కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు లభ్యత కలిగిన దేశాలు ఎఐ మోడల్ డెవలప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీలు అలాగే ఎంటర్‌ప్రైజెస్, ఆటోమేషన్‌లో అసమాన ప్రయోజనాలను పొందగలవు. అదే సమయంలో, ప్రతి మౌలిక సదుపాయాల విస్తరణ వలే, ఎఐ డేటా సెంటర్లకు కూడా తీవ్రమైన సవాళ్లు ఉన్నాయి. ఎఐ డేటా సెంటర్లు చాలా ఎక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. 2030 నాటికి భారతదేశంలో డేటా సెంటర్ లోడ్ 1.2 జిడబ్ల్యు నుండి 4.5 జిడబ్ల్యుకు అవసరమవుతుందని, ఎఐ-డ్రివెన్ ఫెసిలిటీలు మాత్రమే సంవత్సరానికి అదనంగా 40 50 టెరావాట్ -గంటల (టిడబ్ల్యుహెచ్) విద్యుత్తును వినియోగించగలవని అంచనా. డేటా సెంటర్లు 2030 నాటికి భారతదేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 5 శాతాన్ని వినియోగిస్తాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 13.5 జిడబ్ల్యు వరకు ఎలక్ట్రిసిటీ డిమాండ్ ను చేరుకోవచ్చు. ప్రస్తుత ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌పై ఈ ఒత్తిడి, భారీ స్థాయి విద్యుత్ కోతలకు లేదా వోల్టేజ్ అస్థిరతకు కారణం కావచ్చు. అధిక ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి భారీ మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి. 2024లో భారతదేశపు డేటా సెంటర్లు సుమారు 150 బిలియన్ లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. అలాగే 2030 నాటికి ఈ సంఖ్య 358 బిలియన్ లీటర్లకు దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు అవుతుంది. ఒక్క డేటా సెంటర్ రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఉపయోగించే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న భారతదేశంలో, ఇది స్థానిక జలాశయాలను మరింత దెబ్బతీస్తుంది. పెద్ద నగరాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉండటం వలన ఈ నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. సేంద్రియ వ్యవసాయమే భవిష్యత్తుకు భరోసా పర్యావరణంపై ప్రభావం: కార్బన్ ఉద్గారాలతోపాటు, ఇంకా పర్యావరణానికి ఇతర నష్టాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇ -వేస్ట్ ఉత్పత్తి చేసే దేశం. జిపియులు అలాగే ఎఐ హార్డ్‌వేర్ ర్యాపిడ్ రీప్లేస్‌మెంట్ ఎలక్ట్రానిక్ వేస్ట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంతేకాకుండా, దక్షిణాసియాలో చాలా వరకు ఎఐ విస్తరణ దృశ్యాలు ఇప్పటికీ స్థిరత్వ పరిగణనలను పూర్తిగా విడిచిపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని 20 శాతం డేటాను సృష్టిస్తుండగా, ప్రపంచంలోని డేటా సెంటర్లలో కేవలం 3 శాతం మాత్రమే ఇక్కడ



ఉన్నాయి. ఇది పెద్ద వృద్ధి అవకాశాన్ని సూచిస్తుంది. కానీ భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు అవసరమవుతాయి. వాణిజ్య దృక్కోణం నుండి, ఇది లాభదాయకంగా కూడా ఉంటుంది. పెద్ద- స్థాయి జిపియు మోహరింపులు 25.5 శాతం నుండి 28 శాతం వరకు అంతర్గత రాబడి రేటును సృష్టించగలవు. ఇది పెట్టుబడిని ఆకర్షిస్తుంది. వచ్చే ఐదేళ్లలో దేశంలో డేటా సెంటర్ కెపాసిటీ సుమారు 1.6 జిడబ్ల్యు నుండి 5 జిడబ్ల్యుకు చేరుకోబోతోంది. ఇది పెట్టుబడిదారులు అలాగే టెక్నాలజీ సంస్థలకు ఒక సువర్ణ అవకాశం కూడా.

# వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర

## ఫ్యాక్షన్ రాజకీయాలు వారితోనే మొదలు

### జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి,**

ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావులతీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారని అంటూ దుయ్యబట్టారు. వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చిందని.. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారని.. ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. తన ప్రత్యర్థుల మీద దాడి చేయించి... అదే సందర్భంలో వేరే చోట ఉన్నట్టు సృష్టించుకోవడం అనేది వైఎస్ కుటుంబంతోనే మొదలైందని అన్నారు. కడప జిల్లాలోని లింగాల మండలంలో ముగ్గురు టాప్ లీడర్లను భయపెట్టి లొంగదీసుకున్నారని పయ్యావుల ఆరోపించారు. ఇలాంటివి పదుల సంఖ్యలో పులివెందులలో జరిగాయన్నారు. రాజారెడ్డి



నుంచి మొదలుకుని పులివెందులలో జరిగిన ఘటనలపై పుస్తకం వేస్తామన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక సీమలో ఫ్యాక్షన్ కంట్రోల్లోకి వచ్చిందన్నారు. వైఎస్ కుటుంబం మొదలు పెట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను కంట్రోల్ చేయడానికి 30 ఏళు పట్టిందని తెలిపారు. రప్పా రప్పా అంటే వారితో ఫొటోలు దిగుతారని.. సొంత పార్టీ కార్యకర్త కారు కింద నలిగిపోయినా పట్టించుకోరని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ గొడ్డలి అంటే జగన్ మోహన్ రెడ్డి ఉలికిపాటుకు గురవుతున్నారన్నారు. గొడ్డలిపోటును గుండెపోటుగా చూపించగలరని దుయ్యబట్టారు. 'నిజాలను ప్రజలకు చెప్పాలి... అవగాహన కల్పించాలి. అందుకే గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం... గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్' అని స్పష్టం చేశారు. ఓ తరానికి ఉపాధి కల్పించేలా చంద్రబాబు అవకాశాలు సృష్టించారని పయ్యావుల కేశవ్ తెలిపారు. జగన్ ఉపాధి అవకాశాలను పోగొడుతున్నారని మండిపడ్డారు. 800 కంపెనీలను గ్రౌండ్ చేయబోతున్నామన్నారు. 'వ్యవస్థల మీద గొడ్డలి పోటు వేశావ్.. పోలవరం మీద గొడ్డలి వేటు వేశావ్.. పరిశ్రమల మీద గొడ్డలి వేటు వేశావ్.. అందుకే మీది గొడ్డలి పార్టీ. అచ్చెన్న అరెస్ట్ నుంచి చంద్రబాబు అరెస్ట్ వరకు భయం సృష్టించే ప్రయత్నం చేశారు. పొ÷-లకెయిన్లతో జగన్ విధ్వంసం చేస్తే... నిర్మాణానికి పొ÷-లకెయిన్లను వాడుతున్నాం. నేరం జగన్ నైజం.. నేరమయ రాజకీయాలను గతంలో వైఎస్ కుటుంబం మొదలు పెట్టింది.. దాన్ని జగన్ కొనసాగిస్తున్నారు. వివేకాను చంపిందెవరో సునీతమ్మ చెబుతోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మృతి వెనుక రిలయన్స్ ఉందన్నారు. తిరిగి వారికే రాజ్యసభ పదవి ఇచ్చారు. వైఎస్ మరణం వెనుక జగన్ పాత్ర ఉందని బొత్స అన్నారు. దానికి సమాధానం చెప్పగలరా..? వైఎస్ఆర్‌ను ముద్దాయిగా చేసింది జగనే అని ఉండవల్లి అరుణ్ కుమార్ స్వయంగా చెప్పారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ముద్దాయిగా చేర్చిన పొన్నవోలుకు పదవి ఇచ్చి గౌరవించారు. పాదయాత్రలో అస్వస్థత గురైనప్పుడు విజయమ్మ వెళ్లారు కానీ... జగన్ వెళ్లలేదు. వైఎస్ మరణం వెనుక ముందుగా విచారించాల్సింది జగన్ మోహన్ రెడ్డినేనని లగడపాటి అన్నారని గుర్తు చేశారు. యువకులు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని.. ఎవరి చరిత్ర ఏంటో.. యువకులు తెలుసుకోవాలని సూచించారు. ఉద్యోగాలు, ఉపాధి కోసం చంద్రబాబు పరిశ్రమలు తెస్తున్నారని... జగన్ పరిశ్రమలను తరిమేశారంటూ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రెండ్రోజుల మహానాడు దిగ్విజయం

### స్త్రీ శక్తి థీమ్‌కు అర్థం చెప్పేలా 33 శాతం రిజర్వేషన్లు

### విజయవంత చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేనా కృతజ్ఞతలు

### మహానాడు విజయవంతంపై మీడియాతో మంత్రి లోకేశ్

**అమరావతి,**

తెలుగుదేశం పార్టీ రెండు రోజుల పాటు నిర్వహించిన మహానాడు 2026 విజయవంతంగా పూర్తయింది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం స్పందించారు. మహానాడు 2026 విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. స్త్రీ శక్తి థీమ్‌కు అసలైన అర్థం చెప్పేలా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన తీర్మానానికి అందరి ఆమోదం లభించడం.. ఇది దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడం ఈ మహానాడు సాధించిన మరో గొప్ప విజయం అని మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. కార్యకర్తలే అధినేత నినాదాన్ని పార్టీ జాతీయ అధినేత అమలు చేసిన ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రెండు రోజుల మహానాడుకు ఒక్క మైటీడీపీ యాప్‌లో 24.50 లక్షల డిజిటల్ అటెండెన్స్ నమోదు కావడం మరో రికార్డు అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, మహానాడు కమిటీలు, పార్టీ కార్యాలయ యంత్రాంగం, బ్యాక్ ఆఫీస్, సాంకేతిక సిబ్బంది, ఓజిఆఖ, ఎ÷ఆఖ, అనుబంధ సంఘాలు, మీడియా మిత్రులు, సోషల్ మీడియా అభిమానులు, ఎన్ఆర్ఐలు, మిత్రపక్షాలు, ప్రజలు, భద్రతా సిబ్బంది అందరికీ కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు. మహానాడు 2026 విజయం మీ అందరికీ అంకితం చేస్తున్నానని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఇది మీ విజయం అని మంత్రి లోకేశ్ వెల్లడించారు. మీ కృషికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కోట్లాది కుటుంబసభ్యుల ఆశీస్సులతో తాను టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎంపికైన తర్వాత జరిగిన తొలి మహానాడు ఇదని ఆయన వివరించారు. ఈ మహానాడు ఘన విజయం టీడీపీ టీం కృషి అని స్పష్టం చేశారు. సమష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయగలమో టీడీపీ కుటుంబం నిరూపించిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో



గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో నెల్లూరులో జరగాల్సిన మహానాడు 2026ను అందరి ఆమోదంతో హైబ్రిడ్ విధానంలోకి మార్చామని మంత్రి లోకేశ్ గుర్తు చేశారు. తెలుగుదేశం రాజకీయ పాఠశాలలో గురువు చంద్రబాబు నాయుడు సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మనకు నేర్పారని చెప్పారు. ఆ నేర్పును ఇంటర్నేషనల్ క్రైసిస్‌లో కూడా ఎవరూ ఊహించని విధంగా హైబ్రిడ్ మహానాడును ఒక అవకాశంగా తీసుకుని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో మాదిరి ఒకచోట జరిగే మహానాడుకు తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ కుటుంబసభ్యులు తరలివచ్చేవారని పేర్కొన్నారు. తెలుగుదేశం నా బాధ్యత అంటూ ఇప్పుడూ ప్రతి పల్లె, ప్రతి ఇల్లూ మహానాడుకు వేదిక అయి.. పసుపు జెండాలతో రెపరెపలాడిందన్నారు. కార్యకర్తలే అధినేతలై.. నేతలే మార్గదర్శులై రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ల బాధ్యతలను తామే తీసుకుని మహానాడు 2026ను కనివినీ ఎరుగనీ రీతిలో విజయవంతం చేశారని చెప్పారు.

# ఎట్టకేలకు వట్టిచెరుకూరు గ్రామ సమస్యకు పరిష్కారం

### మంత్రి అనగాని ప్రసాద్ చొరవతో దక్కిన ఊరట

**అమరావతి,**

గుంటూరు జిల్లాలోని వట్టిచెరుకూరు గ్రామ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో 120 ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యకు చెక్ పెట్టారు. సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులు సమగ్రంగా పరిశీలించి, శతాబ్ద కాలంగా 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న గ్రామాన్ని ఆ జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలోని 515 కుటుంబాలకు భారీ ఊరట లభించింది. వివరాల్లోకి వెళితే.. క్రీ.శ.1134 నుంచే వట్టిచెరుకూరు గ్రామం ఉనికిలో ఉన్నట్లు వెల్లడైంది. 1931 నుంచే ఈ ఊరు గ్రామపంచాయతీగా కొనసాగుతూ వస్తోంది. గ్రామస్థులు అప్పటి నుంచే పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, 2006లో జరిగిన ఆర్ఎస్ఆర్ నమోదులో పొరపాటున గ్రామాన్ని 'ఊరి ముందరి చెరువు'గా పేర్కొన్నారు. అనంతరం 2008లో రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ(1)(బి) కింద మొత్తం గ్రామాన్ని నిషేధిత జాబితాలో చేర్చారు. దీంతో గ్రామస్థులు తమ భూములను కొనుగోలు, విక్రయాలు చేయలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామస్థుల వినతిపై స్పందించిన మంత్రి అనగాని సత్యప్రసాద్, సమస్యను ప్రత్యేకంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో గ్రామాన్ని పొరపాటున ఊరి ముందరి చెరువుగా నమోదు చేసినట్లు తేలింది. ప్రస్తుతం అక్కడ ఎలాంటి నీటి వనరులు లేవని నివేదికలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ విస్తీర్ణంలో ఉన్న 25.37 ఎకరాలను గ్రామకంఠంగా ప్రకటిస్తూ, నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. 'ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక రెవెన్యూ సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోంది. ప్రజలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం' అని అన్నారు.

# శ్రీవాణి టిక్కెట్లలో మార్పులు

### 1గంటలోపు బుక్ చేసుకున్న

### వారికి 4గంటలకు దర్శనం

**తిరుమల,**

భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించిన దర్శన టికెట్ల కేటాయింపులో పలు మార్పులు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం టిటిడి తెలిపింది. శ్రీవాణజ టిక్కెట్లు నేరుగా బుక్ చేసుకున్న వారికి అదేరోజు సాయంత్రం దర్శనం కలగనుంది. ఈ టికెట్లు ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు విడుదల చేస్తారని.. మధ్యాహ్నం 1 గంటలోపు బుక్ చేసుకున్న భక్తులకు అదే రోజు సాయంత్రం 4 గంటలకు దర్శనానికి అనుమతించనున్నట్లు పేర్కొంది. కాగా ఈ విధానం జూన్ 10 నుంచి అమలులోకి రానుంది. ఈ కోటాలో బుకింగ్ కాని టికెట్లను తిరిగి కరెంట్ బుకింగ్ కోటాలో ఇస్తామని పేర్కొంది. ఈ విధానం 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుందని తితిదే వెల్లడించింది. ప్రస్తుతం రోజుకు 1500 శ్రీవాణి టికెట్లను తితిదే ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచుతోంది. వీటిలో 500 దర్శన టికెట్లను మూడు నెలలు ముందుగానే ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ కింద అందుబాటులోకి తీసుకొస్తోంది. మరో 200 శ్రీవాణి దర్శన టికెట్లను తిరుపతి విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కింద జారీ చేస్తోంది. ప్రస్తుతం రోజువారీ కరెంట్ బుకింగ్ కోటాలో అందుబాటులో ఉన్న 800 దర్శన టికెట్లలో ఇప్పటికే రూ.10 వేలు విరాళం చెల్లించి దర్శన టికెట్ కోసం వేచి ఉన్న దాతలకు ప్రతిరోజూ 300 టికెట్లు ప్రత్యేకంగా కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ సదుపాయం 2025 మే 1 నుంచి విరాళం చెల్లించిన అర్హులైన దాతలకు వర్తించనుందని తితిదే తెలిపింది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రీజియన్ కార్యదర్శిగా పి యాదయ్య



నార్కెట్పల్లి మే 30 (న్యూస్ వార్ )

టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (రి.నెం.2409/90) నల్లగొండ రీజియన్ రెండో బాడీ సమావేశం నార్కట్ పల్లిలో అధ్యక్షులు కొర్ర లింగా నాయక్ ఆధ్వర్యంలో జరిగినది ఈసమావేశంలో రీజియన్ కార్యదర్శిగా నార్కెట్పల్లి డిపోకు చెందిన పి యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీ.జి.ఎస్ ఆర్.టి.సి ఎస్ సి /ఎస్ టి వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థలో తమ కార్మికుల హక్కులను పరిరక్షించడంలో ముందుంటుందని తెలియజేస్తూ తనపై నమ్మకంతో గురుత్వ బాధ్యత లు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు జానకిరాములు కోర్ కమిటీ ముఖ్య సలహాదారుగా గడ్డం శ్రీనివాస్, చైర్మన్ బట్టు రాజయ్య నాయక్, అధ్యక్షులు బి.బి.సింగ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి కావలి నిరంజన్, అదనపు ప్రధాన కార్యదర్శి కడియం రమేష్, రాష్ట్ర కార్యదర్శి గాదె లక్ష్మయ్య, రాష్ట్ర ఈ.సి.మెంబర్ కె.శ్యాంసుందర్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పోచంపల్లి బ్యాంక్ చౌటుప్పల్ బ్రాంచ్16వ వార్షికోత్సవం




చౌటుప్పల్ మే 30 (న్యూస్ వార్)

పోచంపల్లి బ్యాంక్ చౌటుప్పల్ బ్రాంచ్ 16వ వార్షికోత్సవమును వైభవంగా నిర్వహించారు ఈసందర్భంగా బ్యాంకు యాజమాన్యం ఖాతాదారులతో నిర్వహించిన సమావేశంలో బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మరియు సీఈఓ సీత శ్రీనివాస్ పాల్గొన్నారు. బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ ఖాతాదారులనుద్దేశించి మాట్లాడుతు బ్యాంకు పురోభివృద్ధికి సహకరిస్తున్న ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం ఈ బ్రాంచ్ 68 కోట్ల వ్యాపారంతో దినదినాభివృద్ధి చెందుతున్నదని. ఖాతాదారులు బ్యాంకు నుండి లభించే అన్ని రకాల సేవలను వినియోగించుకోవాలని తెలియజేస్తూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి కూడ ఖాతాదారులకు అవగాహన కలిగించారు. ఖాతాదారులకు బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన అన్ని రకాల సహకారం అందించడానికి పిల్ల వేళల అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఖాతాదారులు బ్యాంకులో డిపాజిట్లు చేసి అధిక వడ్డీని పొందాలని కోరారు. మరియు బ్యాంకు ద్వార అన్ని రకాల రుణాలను అందిస్తున్నామని వీటిని ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు. అలాగే బ్యాంకు ద్వారా అందిస్తున్న ఆన్లైన్ సేవలను కూడా ఖాతాదారులు వినియోగించుకొని ఆర్థిక లావాదేవీలను త్వరితగతిని జరుపుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ కడవేరు రాజు మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# చండూరు వాలా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

చండూర్ మే 30 న్యూస్ వార్

సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా చండూరు పట్టణానికి చెందిన చండూర్ వాలా పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువకులు వేసవి తాపంతో అల్లల్లాడుతున్న పట్టణ ప్రజలకు ప్రయాణికులకు చల్లని మజ్జిగ పంపిణీ ద్వారా ఉపశమనాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంతో వారు గ్రామ ప్రజల అభిమానాన్ని చూరకొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పట్టణ పారిశుధ్యం ప్రజల అవసరాలు మొదలైన విషయాల పట్ల తమ కృషి స్పందన ఎల్లవేళలా ఉంటుందని తెలియజేశారు



# పోలీస్ శాఖలో అందించిన సేవలు అభినందనీయం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

... శేష జీవితం కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలి.

... రిటైర్డ్ అయిన పోలీసులకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది.



ధన్వాడ పోలీస్టేషన్లో ఎం ఎస్ ఐ ఎం ఎ. సమ్మద్ విధులు నిర్వర్తించి నేడు పదవి విరమణ పొందిన మరియు నర్వ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన కె ఆంజనేయులు నేడు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి ఆయన వారికి స్వీట్స్ పంచారు. పోలీస్ శాఖకు చేసిన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ నిర్వహణలో ప్రతి ఒక్కరికీ పదవి విరమణ తప్పనిసరి ప్రక్రియ అని పేర్కొంటూ, పీసీ స్థాయి నుంచి ఎస్సై వరకు అంకితభావంతో పోలీస్ శాఖకు సేవలందించిన ఎ ఎస్ ఐ ఎం ఎ సమ్మద్ 1984 బ్యాచ్, హెచ్ సి కె ఆంజనేయులు 1992 బ్యాచ్ కి చెందిన వారి సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో వారు పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సూపర్‌డెంట్‌కు ఆదేశించారు. పదవి విరమణ అనంతరం ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, అవసరమైతే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో డీఎస్పీ మహేష్ , సీఐ లు శివ శంకర్ , రామ్ లాల్, ఎస్ ఐ లు నరేష్, రమేష్, వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

# మన హక్కులు -- మన గొంతు" నినాదంతో మాక్ పార్లమెంట్ నిర్వహణ..

- సభాపతులుగా, మంత్రులుగా మారిన విద్యార్థినులు.....
- బాలికల గొంతుకకు వేదికగా మాక్ పార్లమెంట్......
- హక్కులు, భద్రత, విద్య అంశాలపై విద్యార్థుల చర్చలు.....
- స్నేహ కార్యక్రమంలో బాలికల చురుకైన భాగస్వామ్యం.....
- ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపు.....
- స్నేహ కార్యక్రమంలో ఆకట్టుకున్న మాక్ పార్లమెంట్.....
- ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన స్నేహ కార్యక్రమం (మాక్ పార్లమెంట్)......
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....




ప్రజాస్వామ్య స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్యంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ ఉద్దేశ్యం అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం, బాలల హక్కులు, బాలికల భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, సామాజిక సమస్యలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజా ప్రతినిధుల పాత్రలను పోషిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా నిర్వహించారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ ఆలోచనలను ధైర్యంగా వ్యక్తపరిచారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యాభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించాలని, పాఠశాలల్లో పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సురక్షిత వాతావరణం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు కోరారు. ప్రతి బాలుడు విద్యను పొందే హక్కు కలిగి ఉన్నందున చిన్నారులను పనుల్లో నిమగ్నం చేయకుండా పాఠశాలల్లో చేర్పించేందుకు సమాజం బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు.

బాలికల భద్రతకు సంబంధించి పోక్సో చట్టం, సైబర్ నేరాల నివారణ, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వంటి అంశాలపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ వేధింపులు లేదా మోసాలు ఎదురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యుక్త వయసు బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందే ఈ స్నేహ సంఘాలు అని, ప్రతి గ్రామ పంచాయతీలో ఈ సంఘాలు ఏర్పాటు అయ్యాయన్నారు.

బాలికల రక్షణ, సంరక్షణ కింద బాల్య వివాహాల నిర్మూలనకు 1098 చైల్డ్ లైన్ నంబర్ లో సంప్రదించాలని, ఇంట్లో ఏమైనా సమస్య తలెత్తితే సఖి సహాయ కేంద్రం 181, పోలీస్ 100 కు డయల్ చేయాలని, అలాగే రాష్ట్రంలో గుట్కా, పొగాకు, గంజాయి విక్రయాలు, సరఫరాపై నిషేధం ఉందని, అలాంటి అలవాట్లకు ఎవరైనా బానిస అయితే, విక్రయాలకు ఎవరైనా పాల్పడితే ఈగల్ బృందం 1908 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని కోరారు. పాఠశాలల్లో తరగతి గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి వాటి గురించి ఈ స్నేహ సంఘాలు చర్చించాలని, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో (పోకసో ) చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, బాలల రక్షణకు సంబంధించిన ఇతర చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఏవైనా వేధింపులు, హింస (లేదా) భద్రతా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో మంచి నడవడి, నైతిక విలువలు, పరస్పర గౌరవ భావన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బాలికలు విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. సాధికారత అంటే కేవలం ఉద్యోగం (లేదా) ఆర్థిక స్వావలంబన మాత్రమే కాదని, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ఆత్మగౌరవం, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించడం కూడా సాధికారతలో భాగమేనని వివరించారు. బాలికలు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పనిచేసే ప్రతి సందర్భంలో నైతిక విలువలు (ఇతిక్స్ ) పాటించాలని, జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నా నీతి, నిజాయితీ, మానవతా విలువలతో రాజీ పడకూడదని చెప్పారు. మంచి వ్యక్తిత్వమే జీవిత విజయానికి పునాదిగా నిలుస్తుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 14000 మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ భద్రత, స్టాకింగ్ వంటి నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో వక్తృత్వ నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలు, సమస్యలను విశ్లేషించే దృక్పథం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. బాలికల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాలను అలవర్చుకోవడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థినులకు ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలు, లక్ష్య సాధన కోసం అనుసరించాల్సిన మార్గాలపై ప్రత్యేక అవగాహన ఉండాలని తెలిపారు. తమ అభిరుచులు, ప్రతిభకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. బాలికల భద్రత దృష్ట్యా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, వాటి వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. మహిళలు, బాలికల రక్షణ కోసం అమలులో ఉన్న పోక్సో (పోకసో ) చట్టం, స్టాకింగ్ వంటి నేరాలపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయాలనిసూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, వేధింపులపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం మాక్ పార్లమెంట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే ఉల్లాస్ కింద ట్రైనర్, లెర్నర్ లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, జెడ్పి సీఓ ఎల్లయ్య, డిఆర్.డి.ఓ శ్రీనివాసరావు, డీఎస్పీ ప్రసన్నకుమార్ , బి డబ్ల్యు ఓ హేమా భార్గవి , అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి సంబంధిత శ కిశోర బాలికలు పాల్గొన్నారు.

# అవయవ రక్షణ శస్త్రచికిత్సల్లో టిఆర్ ఆర్ హాస్పిటల్‌కు విశేష విజయాలు

- ఇలిజారోవ్ పద్ధతితో 13 సెం.మీ. ఎముక పునర్నిర్మాణం --
కాలు తొలగించే పరిస్థితి నుంచి రోగికి కొత్త జీవితం



ఖమ్మం: క్లిష్టమైన ఎముక గాయాలు, ఇన్‌ఫెక్షన్లు మరియు ప్రమాదాల్లో అవయవ రక్షణ చికిత్సలో ఖమ్మంలోని టిఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ హాస్పిటల్ వైద్య బృందం విశేష ఫలితాలు సాధించినట్లు ప్రముఖ ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ తోట లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేవలం ఏడాదిన్నర కాలంలోనే అనేక అరుదైన, క్లిష్టమైన ఆర్థోపెడిక్ కేసులకు విజయవంతంగా చికిత్స అందించినట్లు వెల్లడించారు. వైద్యుల వివరాల ప్రకారం, తీవ్రమైన క్రష్ ఇంజరీలతో ఎముకలు, మృదు కణజాలం దెబ్బతిన్న పలువురు రోగులకు ఇలిజారోవ్ టెక్నిక్ ద్వారా అవయవ రక్షణ చికిత్స అందించారు. ఈ పద్ధతిలో ఎముక పెంపు మరియు ఎముక పునర్నిర్మాణం ) చేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. శ్రీలత అనే మహిళకు జరిగిన తీవ్రమైన క్రష్ ఇంజరీ తర్వాత ఇలిజారోవ్ పద్ధతితో 12.2 సెంటీమీటర్ల ఎముక పెంపు చేసి అవయవాన్ని కాపాడినట్లు పేర్కొన్నారు. అలాగే ఇన్‌ఫెక్టెడ్ నాన్-యూనియన్ టిబియా సమస్యతో బాధపడుతున్న ఉదయ్‌కు 6 సెంటీమీటర్ల లింబ్ లెంగ్తెనింగ్ సురేష్‌కు 8 సెంటీమీటర్ల ఎముక పెంపువిజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,